సిద్దిపేట | బుధవారం | 17-12-2025 | సంపుటి: 3 | సంచిక: 200 | పేజీలు: 8 | వెలరూ.2/- https://yaadharthavaadhi.in ఎడిటర్: బింగి సత్తయ్య
CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, NIZAMBAD, MAHBOOBNAGAR, KARNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAMUNDRY, VIZAG

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి



- అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం
- ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సిఎం రేవంత్ వినతి

- 2లో

**దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు.**

న్యూఢిల్లీ,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు.

## కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి

- పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి
- రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి
- సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటీ సిఎం భట్టి

3

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలు



3

- 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటివరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంది. గ్రామాలకు పూర్తి స్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించాం అని అన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ లకు ఊరట



న్యూఢిల్లీ, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో వారిరువురితో పాటు మరో ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం లేదా పిఎంఎల్ఎ కింద ఇడి దాఖలు చేసిన ఫిర్యాదును ఎఫ్ఐఆర్ లేకుండా సమర్థించలేమని రోస్ అవెన్యూ కోర్టు పేర్కొంది. ఈ కేసులో ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, దీంతో ఇడి చార్జిషీటుపై ముందస్తుగా స్పందించలేమని తెలిపింది. ÷శషనల్ హెరాల్డ్ మాతృసంస్థ అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌ను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడానికి కుట్రపన్నారని ఆరోపిస్తూ సోనియా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ విదేశీ విభాగం చీఫ్ శామ్ పిట్రోడా సహా ఐదుగురిపై ఆర్థిక నేరాల విభాగం (ఇఒడబ్ల్యు) గత నెలలో నివేదికను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇడి అందించిన సమాచారం ఆధారంగా ఇఒడబ్ల్యు ఈ నివేదికను సమర్పించింది.

## ఉచిత బస్సుతో పెరిగిన ఆర్టీసీ ఆదాయం

- తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రాబడి పెరుగుతోందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి అన్నారు.

3

## ధ్వజస్తంభాల కోసం దివ్యవృక్షాల వనం



05

- టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు



- పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?

05

## సింగరేణి ఇన్‌ఛార్జి సీఎండీగా



04

- ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్

## నేడు మూడో విడత పంచాయితీ సమరం




- 2లో

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నం కౌటింగ్..వెంటనే ఫలితాల ప్రకటన
- నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం

తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.

## జగన్‌కు లెక్క లేదు న్యాయస్థానాలంటే



- పరకామణి చోరీని చిన్న విషయంగా మాట్లాడారు
- పరకామణి లెక్కింపులో ఎఐ వినయోగం స్వాగతిస్తున్నాం
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : జగన్‌కు చట్టాలన్నా,న్యాయస్థానాలన్నా గౌరవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం.. న్యాయస్థానాల పట్ల జగన్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. 'జగన్ తన అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు గైర్హాజరవుతాడు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తున్నా అభ్యంతరం వ్యక్తం చేస్తాడు. న్యాయస్థానాలంటే జగన్‌కు ఏమాత్రం లెక్కలేదని అంటూ విమర్శలు గుప్పించారు సీఎం. పరకామణి చోరీ కేసును సాధారణ కేసుగా చూడటాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టిందని గుర్తు చేశారు. భక్తులు కానుకగా సమర్పించిన సొమ్ము చోరీ కావటం సెంటిమెంట్‌తో ముడిపడిన అంశం అని.. పరకామణి లెక్కింపులో కూడా ఏఐ వాడాలని న్యాయస్థానాలు చెప్పటం శుభ పరిణామం అన్నారు. పీపీపీ వైద్య కళాశాలల విషయంలో వైసీపీ ఎంపీలు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం తప్పుదోవ పట్టించే యత్నం చేశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంపై తనను తప్పుదోవ పట్టించే యత్నం చేయవద్దని కేంద్ర ఆర్థిక మంత్రి గట్టిగా చెప్పటంతో వారు వెనుదిరిగారన్నారు. పీపీపీ అనేది ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న సక్సెక్ మోడల్ అని.. అన్ని రంగాల్లోనూ ఇది అమలవుతోందన్నారు

## కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది

- దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు
- కామారెడ్డి జిల్లా బాధితులకు కెటిఆర్ పరామర్శ

హైదరాబాద్,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



3

## జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో రచ్చ

- ఎంఐఎం-బీజేపీ కార్పోరేటర్ల మధ్య వాగ్వాదం
- గెజిట్ పత్రాలు చింపి మేయర్ పోడియం వద్దకు దూకుడు
- కౌన్సిల్ వాయిదా.. బయట బీజేపీ ఆందోళన



- వివరాలు 2లో

## ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

- 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిక



- వివరాలు 5లో

పడుతోంది. పదేళ్లపాటు యూపిఎ ద్వారా ఓ వెలుగు వెలిగి నానా అరాచకాలకు పాల్పడింది. ఆనాడు పదేళ్ల ఎలా అధికారంలోకి వచ్చిందన్నది చెప్పడం లేదు. కేవలం ఓటు చోరీపైనే అధికారంలోకి వచ్చారా అన్నది ప్రజలకు చెప్పాలి. స్వాతంత్ర్యానంతరం అనేక ఏళ్లపాటు అధికారంలో ఉంది. అప్పుడు మరి ఓటు చోరీ చేశారా అన్నది చెప్పాలి. పార్లమెంటులో ఓటు చోరీ సందర్భంగా కొన్ని మౌళిక ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి కాంగ్రెస్ పార్టీ, విపక్ష నేత రాహుల్ సమాధానం చెప్పలేక పోయారు. హోంమంత్రి అమిత్ షా అనేక విషయాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం ఎవరు ప్రధానిగా ఉండాలని ఓటింగ్ జరిగితే అంతా సర్దార్ పటేల్ పేరు చెప్పారు. కానీ నెహ్రూ మత్రమే ప్రధాని అయ్యారు. ఇందిర హయాంలె అలహాబాద్ హైకోర్టు, ఆమె ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అలాగే ప్రధాన న్యాయమూర్తుల సీనియారిటీని కాదని ఐదో స్థానంలో ఉన్న వ్యక్తిని చీఫ్ జడ్జిగా నియమించారు.ఇలా అనేక అంశాలను అమిత్ షా ప్రస్తావించారు. ఇవన్నీ ఎందుకు చర్చించాలంటే ... కాంగ్రెస్ అధికారం కోల్పోతే ఓట్ చోరీ జరగిందని ఇటీవల రాహుల్ రంకెలు వేస్తున్నారు. ఢిల్లీలో ర్యాలీలు తీసి నానా హంగామా చేశారు. నిజానికి సర్‌పై చర్చలో ప్రధాన అంశాలేవీ చర్చకు రాలేదు. ఎన్నికల సంస్కరణలపై చర్చలో కాంగ్రెస్‌కు పెద్దగా ఆసక్తి లేదు. కేవలం ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ మండిపడుతోంది. అయితే పాక్, బంగ్లాదేశ్‌ల నుంచి అక్రమంగా వసలవచ్చిన వారి ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం తన విధిని తాను చేసుకుంటూ పోతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం ద్వారా రాహుల్ రాజ్యాంగ ద్రోహానికి పాల్పడ్డారనే భావించాలి. అలాగే భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దాఖలైన ఫిర్యాదులపై చట్టసభల స్పీకర్ ఉత్తర్వులు వెలువరించటానికి కాలవ్యవధిని నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు గత తీర-ప్పుల్లో ప్రకటించింది. కోర్టు ధిక్కార ఉత్తర్వుల దాకా వెళ్లిన దాఖలాలూ ఉన్నాయి. అయినా, రాజ్యాంగం ప్రసాదించిన విచక్షణ హక్కును సభాపతి సహేతుకమైన సమయంలో ఉపయోగించట్లేదనేది వాస్తవం. దీనిని ఎక్కడా రాహుల్ ప్రస్తావించలేదు. పార్లమెంట్ చర్చలో ఎక్కడా ఫిరాయింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ టికెట్‌పై ఎన్నికల్లో గెలిచిన ఒక సభ్యుడు ఎన్నికల తర్వాత అధికార పార్టీలో చేరడం అలవాటు చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా ఇది జరుగుతోంది. గెలిచిన వారు మరో రాజకీయ పార్టీలో చేరటం ఆనవాయితీగా మారింది. ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడిన సభ్యుడు ఆ ఓటర్ల తీర్పును కాలరాచి తన ఇష్టానుసారంగా అధికారంలో ఉన్న పార్టీలోకి మారిపోతున్నారు. పార్టీలు మారే ఈ విధానం మొట్టమొదటగా హర్యానాలో 'ఆయారామ్ గయారామ్'గా, ప్రచారంలోకి వచ్చింది. అధికారంలో ఉన్న పార్టీలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఎక్కువగా తెచ్చుకునే అవకాశం ఉంటుందని చెప్పడం ద్వారా రాజకీయ పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. అంటే విపక్షంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోక పోవడం అధికార పార్టీ తప్పిదంగా గుర్తించాలి. ఇలా పార్టీలు మారడం తెలుగు రాష్ట్రాల్లో చూశాం. తన నియోజక వర్గంలోని ఓటర్ల అభీష్టం మేరకే అధికార పార్టీ కండువా కప్పుకొన్నట్టు చెప్పుకోవటం సాకు మాత్రమే. అక్రమంగా వెనుకేసుకున్న ఆస్తులను సీబీఐ లేదా ఇతర దర్యాప్తు సంస్థల నుంచి కాపాడుకునేందుకు, దర్యాప్తులు జరగకుండా చూసుకునేందుకు చేస్తున్న విన్యాసాలు తప్ప మరోటి కాదు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. దీనిపై పార్లమెంటులో చర్చించడం రాహుల్‌కు ఇష్టం ఉండదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ ప్రోత్సహించింది. ఇలా చర్చిస్తే తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అన్న భయం. అందుకే అక్రమంగా ఉన్న ఓట్లను తొలగించడం రాహుల్‌కు నచ్చదు. ఓట్ చోరీ అంటూ ప్రచారం చేసి బీహార్‌లో బొక్కబోర్లా పడ్డారు. కాంగ్రెస్ ఓట్ చోరీకి ఇండియా కూటమితో సంబంధం లేదని కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా తాజాగా చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి. ఇండియా కూటమిలో దీనిపై స్పష్టత లేదా ఏకాభిప్రాయం లేదని అర్థం అవుతోంది. 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అనేది ఒకటి ఉన్నదని, దానికి కట్టుబడి ఉండాలనే నియమం చాలామంది చట్టసభల సభ్యుల్లో కనపడడం లేదు. ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలో చేరిన సభ్యుల సభ్యత్వం రద్దు ఫిర్యాదులు ఎంతకాలానికి పరిష్కారమవుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఐదేండ్ల సభ కాలపరిమితి కూడా ముగిసిపోతోంది. కోర్టుల్లో కూడా కేసులు తేలడం లేదు. తెలంగాణలో వేములవాడ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదం దాదాపు ఓ దశాబ్ద కాలం నడిచింది. ఆయన భారత పౌరుడా కాదా అన్నది కూడా తేల్చడంలో ఏళ్లు పడితే ఎలా. ఇవన్నీ కూడా ఎన్నికల సంస్కరణలో చర్చించాల్సిన అంశాలే. ఎన్నికల అంశాలన్నింటిని చర్చించి పారదర్శక విధానాలు అవలంబించాలి. అప్పుడే మన ఎన్నికల వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. అది చేయకుండా కేవలం ఓట్ చోరీ అంటూ అక్రమ వలసదారులకు అండగా దేశంలో స్థానం కల్పించడం దేశద్రోహమే అవుతుంది. అందువల్ల సమగ్ర ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలి. తద్వారా రాహుల్ మంచి ఇమేజ్ సంపాదించుకోవచ్చు. అందుకు కాంగ్రెస్ పూనుకుంటే బాగుండేది. కానీ ఎన్నికల సంస్కరణలకు ఎవరు కూడా సిద్ధంగా లేరని అర్థం అవుతోంది. అందుకే చర్చ అసమగ్రంగానే సాగింది.





మొదటి పేజీ తరువాయి

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

- **ఎంఐఎం-బీజేపీ కార్పోరేటర్ల మధ్య వాగ్వాదం**
- **గెజిట్ పత్రాలు చింపి మేయర్ పోడియం వద్దకు దూకుడు**
- **కౌన్సిల్ వాయిదా.. బయట బీజేపీ ఆందోళన**





హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశంలో ప్రధానంగా వార్డుల పునర్విభజన అంశంపై చర్చ కొనసాగింది. జీహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల విలీనం చేసిన 27 మునిసిపాలిటీలతో పాటు, ప్రస్తుతం ఉన్న 150 వార్డులను 300 వరకు పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్‌పై బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కార్పోరేటర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. చర్చల సమయంలో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. దారుస్సలంలో వార్డుల విభజన జరిగిందంటూ బీజేపీ కార్పోరేటర్లు చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం కార్పోరేటర్లు అభ్యంతరం తెలిపారు. దీంతో ఎంఐఎం, బీజేపీ కార్పోరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీజేపీ కార్పోరేటర్లు గెజిటెడ్ పత్రాలను చింపి సభలో విసిరివేసి, మేయర్ పోడియం వైపు దూసుకెళ్లారు. దీనిపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గందరగోళం మధ్య పునర్విభజనపై కార్పోరేటర్ల నుంచి వచ్చిన అభిప్రాయాలు, అభ్యంతరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని మేయర్ ప్రకటించారు. అనంతరం ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సభ వాయిదా అనంతరం బీజేపీ కార్పోరేటర్లు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. రేవంత్ సర్కార్ ఎంఐఎంకు అనుకూలంగా వార్డుల విభజన చేపట్టిందని, జీహెచ్ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడ భారీగా పోలీసు బలగాలను మోహరించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భాజపా కార్పొరేటర్లు నిరసన చేపట్టారు. డివిజన్ చోరీ జరిగిందంటూ ఆందోళన నిర్వహించారు. జీహెచ్ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పులతడకగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ల పునర్విభజన గెజిట్ పత్రాలను చించేశారు. అంతకుముందు ఈ అంశంపై ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు కార్పొరేటర్లు మాట్లాడారు. డీలిమిటేషన్‌పై తమ అభ్యంతరాలను సభ దృష్టికి తీసుకెళ్లారు.

# నేడు మూడో విడత పంచాయితీ సమరం


- **పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**
- **ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్**
- **మధ్యాహ్నం కౌటింగ్..వెంటనే ఫలితాల ప్రకటన**
- **నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం**




హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగాను 7,908 వార్డులు ఏకగ్రీవమ-య్యాయి. 28,410 వార్డులకు 75,725 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించి అనంతరం 2 నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరిగే గ్రామాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. ర్యాలీలకు అనుమతి లేదు. ఈ ఎన్నికతో ఇక పంచాయితీ ఎన్నికల తంతు పూర్తవుతుంది. మె-ంత్తం గ్రామాల్లో కొత్త సర్పంచ్‌ల పాలన సాగనుంది.



# కొలిక్కిరాని ఫిరాయింపుల కేసు



హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు ఓ కొలిక్కి రాలేదు. ఈలోగా కేసును విచారించిన చీఫ్ జస్టిస్ గవాయ్ పదవీవిరమణ పొందారు. ఈ తీర్పు ..తద్వారా తీసుకునే నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయిన అనుకున్నారు. కానీ స్పీకర్ వద్ద పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం ఎటూ తేలడం లేదు. సుప్రీం ఇచ్చిన మూడు నెలల గడువు అయిపోయింది. స్పీకర్ మరికొంత సమయం కోరారు. ఇప్పుడు దీనిపై ఏదైనా నిర్ణయం తీసుకుంటారా అన్న ఉత్కంఠ నెలకొంది. ఏదేని సభ్యుడు పార్టీ ఫిరాయించాడని భావిస్తే, ఆ సభ్యుడి మిగతా కాలానికి సభ్యత్వం రద్దుచేసే అధికారం రాజ్యాంగం స్పీకర్‌కు ప్రసాదించింది. పార్టీ ఫిరాయింపు అనర్హత పిటిషన్ స్పీకర్ ముందు పెండింగ్‌లో ఉన్న సమయంలో, సభ్యుడు స్వ-యంగా సభ్యత్వానికి రాజీనామా కూడా సమర్పించవచ్చు. ఈ రెండు సందర్భాల్లోనూ ఆ సభ్యుడు తిరిగి జరుగబోయే ఉప ఎన్నికలో లేదా సాధారణ ఎన్నికల్లో తనకు నచ్చిన రాజకీయ పార్టీ సభ్యుడిగా పోటీ చేయవచ్చు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పార్టీ మారిన సభ్యుడి సభ్యత్వ రద్దుకు మాత్రమే పరిమితమైంది. సభ్యత్వ రద్దు కాకుండా ఇతర చట్టపరమైన చర్యల గురించి ఎలాంటి ప్రస్తావన లేకుండటంతో పార్టీలు మారేవారు దానిని తమకనుకూలంగా మార్చుకుంటున్నారు.దీనికి భిన్నంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్లు, 8 నుంచి 10లో ప్రస్తావించిన నేరాలకు సంబంధించి శిక్షకు గురికాబడిన సభ్యుడు, 3 నుంచి 6 ఏండ్ల పాటు చట్టసభలకు పోటీ చేయడానికి అనర్హుడు. అయితే, ఈ అనర్హతను రద్దుచేసే లేదా కాలవ్యవధిని తగ్గించే అధికారం కేంద్ర ఎలక్షన్ కమిషన్‌కు ఆ చట్టం కట్టబెట్టింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద స్పీకర్ ముందు దాఖలైన ఫిర్యాదుల్లో తీర్పు..

## డిప్యూటీ సీఎం భట్టి



ఖమ్మం,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మెత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.



హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండియర్ మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మరుసటి రోజు అంటే మార్చి 4న నిర్వహించనున్నట్లు తెలిపింది. మార్చి 3న హోలీ పండగ ఉండటంతో పరీక్షల తేదీలో మార్పు చేసినట్లు వెల్లడించింది. మిగతా పరీక్షలు యథాతథంగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలు

- **42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం**
- **పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి**



హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటివరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంది. గ్రామాలకు పూర్తి స్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించాం అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రుల నాయకత్వంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రామస్థాయిలో సత్తా చాటిందన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించదు. రాళ్లు కాదు.. రాతి శిలలపై చెక్కిన చరిత్రే ఆదివాసీ అస్థిత్వానికి నిదర్శనం. ఇళ్ల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నరలో కొన్ని వేల ఇళ్లు ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారింది. తాడ్వాయి ప్రాంతంలో ఆదివాసీ మహిళ గెలిస్తే భూములు లాగేసుకుంటారని ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం నీచమైన రాజకీయం. మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# జనవరి 3 నుంచి టెట్ పరీక్షలు



హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :తెలంగాణ రాష్ట్ర టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జనవరి -2026 పరీక్షల షెడ్యూల్‌ను సంబంధిత అధికారులు విడుదల చేశారు. ఈ పరీక్షలు జనవరి 3 నుంచి జనవరి 20 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మొత్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రతి రోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. సెషన్-ఎ పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి 11.30 గంటల వరకు కొనసాగుతుంది. సెషన్-ఎఎ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

# దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

- **గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది**
- **కామారెడ్డి జిల్లా బాధితులకు కెటిఆర్ పరామర్శ**



హైదరాబాద్,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చినట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదని హెచ్చరించారు. భారతి, బాలరాజులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదుచేయాలన్నారు. ఆస్పత్రి పాలైన వారి కుటుంబాని ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేండ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడు తున్నారని చెప్పారు. సూర్యాపేట, నల్లగొండలో బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేసి మూత్రం తాగించారన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు, ఇంకో బీసీ సోదరుడి భార్య నామినేషన్ వేస్తే, అతడిని కిడ్నాప్ చేసి కోమటిరెడ్డి అనుచరులు చిత్ర హింసలు పెట్టారన్నారు. ఇన్ని అరాచకాలు జరిగినా పోలీసులు ఇప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ గుర్తుపెట్టుకుంటున్నామని, పోలీసులు డ్యూటీ సరిగ్గా చేయకపోతే తామే డ్యూటీ చేస్తామన్నారు. దాడికి ప్రతిదాడి అనే పరిస్థితే వస్తే తాము కూడా తిరగబడతామన్నారు. కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్ర గాయాల పాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భారతి, బాలరాజ్ కుటుంబానికి, ఇతర కార్యకర్తలకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను పార్టీనే భరిస్తుందని చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని.. దాడికి తెగబడ్డ కాంగ్రెస్ గూండాలను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే డీజీపీ, ఎస్పీ కార్యాలయాల ముట్టడికైనా పిలుపునిస్తామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పారు. సీఎం తన భాషతో కార్యకర్తలను రెచ్చగొట్టడం మానుకోవాలని, జరగబోయే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# ఉచిత బస్సుతో పెరిగిన ఆర్టీసీ ఆదాయం

## తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి



భద్రాచలం,డిసెంబర్16: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రాబడి పెరుగుతోందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం భద్రాచలం ఆర్టీసీ డిపోను ఎండీ నాగిరెడ్డి సందర్శించారు. మొక్కలు నాటిన తరువాత బస్సులను పరిశీలించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజూ 10 వేల బస్సుల్లో 60 లక్షల మందిని తరలిస్తున్నామని, వీరిలో దాదాపు 45 లక్షల మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 250 కోట్లకు పైగా మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు రూ.8,500 కోట్లు ఆదా అయ్యిందని అన్నారు. రెండేళ్లలో 2,500 కొత్త బస్సులు కొనుగోలు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 800కు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయని తెలిపారు. మూడేళ్లలో హైదరాబాద్ వ్యాప్తంగా.. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తామని నాగిరెడ్డి తెలిపారు.

# బంగారం వ్యాపారస్తులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి

సూర్యాపేట, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : బంగారం వ్యాపారం చేసే దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని ఆల్ మార్క్ రిప్రజంటేటీవ్ భారతీయ ప్రమాణాల బ్యూరో ప్రశాంతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్‌లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బీఐఎస్) హైద్రాబాద్ శాఖ, సూర్యాపేట బులిటెన్ మర్చంట్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఆల్ మార్క్ బంగారు ఆభరణాల అమ్మకాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కేవలం వ్యాపార అంశాలకే కాకుండా వినియోగదారుల హక్కుల పరిరక్షణ, వ్యాపార పారదర్శకత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆల్‌మార్క్ బంగారం, ఆభరణాల విక్రయాలు తప్పని సరి అయిన ప్రస్తుత తరుణంలో దీనిని కేవలం నిబంధనగా కాకుండా వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన ఉత్పత్తిని అందించే నైతిక బాధ్యతగా పరిగణించాలని సూచించారు. బీఐఎస్ నిబంధనల ప్రకారం ఆల్‌మార్కింగ్ ఆభరణాల అమ్మకాలకు వినియోగదారులు చెల్లించే ధరకు నాణ్యత ఉన్న బంగారాన్నే పొందుతున్నాడా లేదా అని నిర్ధారించడానికి ఉపయోగపడే ప్రధాన సాధనమన్నారు. దీని ద్వారా కొనుగోలు దారులు మోసపోకుండా ఉంటారని, ఆల్‌మార్క్ అనేది బంగారపు నాణ్యతకు ఒక హామీ పత్రం అన్నారు. ఈ సందర్భంగా స్క్రీన్ పై వ్యాపారస్తులకు నిబంధనల వివరాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఓగూరి వీరయ్య, సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్, ప్రధాన కార్యదర్శి సింహాద్రి, కోశాధికారి బుర్ల మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

## వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు





హైదరాబాద్,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐఅఖీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.



అమరావతి,డిసెంబర్16 : టీటీడీ పరకామణి లెక్కింపును ఆధునీకరించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఆధునికకాలంలో కూడా పాతపద్ధతిలో లెక్కింపు సరికాదని తెలిపింది. పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది. కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురయితే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హైకోర్టు తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడించింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. టీటీడీలో ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం తగదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ క్రమంలోనే ఇరుపక్షాల న్యాయవాదులకు ఏపీ హైకోర్టు పలు సూచనలు చేసింది.

# నరేగా పేరు మార్పుపై

## 17 కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళన



న్యూఢిల్లీ,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పునకు వ్యతిరేకంగా డిసెంబర్ 17న దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు హక్కుల ఆధారిత సంక్షేమాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, దానిని కేంద్రం నుండి నియంత్రించే దాతృత్వ సంస్థతో భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. గాంధీజీ వారసత్వంపైన, కార్మికులు, వారి హక్కులైనా బిజెపి కుట్రపూరితంగా దాడి చేస్తోంది. మహాత్మాగాంధీ పేరును, ఆయన విలువలను తుడిచేయడానికి బిజెపి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 17న జిల్లా ప్రధాన కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటాలతో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మంగళవారం ఎక్స్‌లో పోస్టు చేసింది.

# బ్రెజిల్‌లో తుఫాన్ బీభత్సం

## బలమైన గాలులకు కుప్పకూలిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ



న్యూఢిల్లీ,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :బ్రెజిల్ బలమైన తుఫాను అతలాకుతలం చేసింది. బలమైన గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దక్షిణ బ్రెజిల్‌లోని రియో గ్రాండే డో సుల్ రాష్ట్రంలో గాలుల తీవ్రత అధికంగా ఉంది. ఈ గాలుల తీవ్రతకు మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పోర్టో అలెగ్రే సమీపంలో గల గువైబా నగరంలో ఉన్న స్టాట్యూ అఫ్ లిబర్టీ విగ్రహం ఒక్కసారిగా నేలకూలిపోయింది.దాదాపు 24 మీటర్ల పొడవున్న ఈ విగ్రహం హవాన్ రిటైల్ దుకాణంలోని పార్కింగ్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. అయితే, బలమైన గాలులకు అది ఒక్కసారిగా కూలి పార్కింగ్ ప్లేస్‌లో పడిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విగ్రహం కూలుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక తుఫాన్ సమయంలో గాలి వేగం గంటకు 90 కిలోమీటర్లకు మించి నమోదైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. మెట్రోపాలిటన్ ప్రాంతమంతా తీవ్రమైన వాతావరణ హెచ్చరికలు జారీ అయ్యాయి.

# సింగరేణి ఇన్‌ఛార్జి సీఎండీగా

## ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్



హైదరాబాద్, యదార్థవాది విలేకరి డిసెంబర్ 16 : సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం టీజీ జెన్‌కో సీఎండీగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగించనున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతున్న బలరాం పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్ ను నియమించారు. గతంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన కృష్ణ భాస్కర్ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని జెన్కోలో చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

ంది. జనవరిలో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం మంత్రిమండలిలో మరో ఇద్దరు మంత్రులను తీసుకోవడానికి వీలుంది, అంటే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న ఇద్దరు లేదా ముగ్గురిని తొలగిస్తారనే ప్రచారం విస్తృతంగా జరిగింది. అయితే, ఈ విషయంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ విస్తరణపై వస్తున్న ఊహాగానాలను మహేష్ గౌడ్ తోసిపుచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్,

కొండా సురేఖలను తప్పిస్తారనే ప్రచారం జరిగింది. దీనిపై మహేష్ గౌడ్ స్పందిస్తూ, ఆ ఇద్దరు మంత్రులు



కేబినెట్‌లో కొనసాగుతారని స్పష్టత ఇచ్చారు. కేబినెట్‌లో తీసివేతలు ఉండవని, కేవలం చేరికలే ఉంటాయని ఆయన అన్న మాటలు కొందరికి ఊరట కలిగించాయి. కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించిన తర్వాతే ఆయన ఈ ప్రకటన

కాంగ్రెస్ అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుంది, అయితే ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి కూడా కొంత స్వేచ్ఛను ఇచ్చినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణలో ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులు ఎవరిని పరిస్తా-యనేది ప్రధానంగా చర్చనీయాంశమైంది. ఈ పదవుల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటారా లేదంటే కేబినెట్‌లో ప్రాతినిధ్యం దక్కని జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. జనవరిలో జరగబోయే ఈ విస్తరణతో కేబినెట్ పూర్తిస్థాయిలో కొలువుదీరే అవకాశం ఉంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

ముంబై, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : మార్కెట్లో బంగారం ధరలు కాస్తంత తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. హైదరాబాద్‌లో మంగళవారం నాటికి దేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1520 మేర తగ్గి.. రూ.1,33,860గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ గోల్డ్‌పై రూ.1,400 పతనమై.. రూ.1,22,700గా ఉంది. ఇక వెండి విషయానికొస్తే.. నిన్న ఆకాశాన్నంటిన వెండి ధరలు.. మంగళవారం కాస్త తగ్గాయి. ప్రస్తుతం.. కిలో వెండి రేటు రూ.2,11,000గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల మేలిమి పసిడి ధర రూ.1,34,730గా ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి రేటు



రూ.1,34,010గా ఉంది. సోమవారం భారీ స్థాయిలో గరిష్ఠ స్థాయికి ఎగబాకిన వెండి రేట్లు నేడు కాస్త తగ్గాయి. నిన్నటితో పోల్చగా.. కిలో వెండిపై రూ.3,900 మేర తగ్గింది. ప్రస్తుతం.. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రేటు రూ.2,11,000గా ఉంది. చెన్నై సహా పలు ప్రముఖ నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. భారత్-అమెరికా డీల్‌పై కొనసాగుతున్న సందిగ్ధత, డాలర్‌తో పోలిస్తే తగ్గుతున్న రూపాయి మారకం విలువ, ఫెడ్ వడ్డీ రేటులో కోత వెరసి పసిడి, వెండి ధరలకు రెక్కలొచ్చేలా చేస్తున్నాయి. పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు మార్కెట్లలో ఎప్పటికప్పుడు మారుతుంటాయి.

# సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు భారత పాస్‌పోర్టు

- అతను హైదరాబాద్ వాసిగా పేర్కొన్న పోలీసులు
- స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలోనే నివాసం

హైదరాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడించింది. ఇక్కడే బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ సంబంధాలు ఉన్నాయని, ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడని తెలిపింది. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులు తెలిపారని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది. సిడ్నీలోని బోండీ బీచ్‌లోఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ బొండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు. దాడికి ముందు నవంబర్‌లో తండ్రీకొడుకులు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చారు. అక్కడ ఐఎస్ఐఎస్-సంబంధిత ప్రాంతాల్లో శిక్షణ తీసుకున్నారనే అనుమానాలు ఉన్నాయి. వారి వాహనంలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు, హోమ్‌మేడ్ ఐఎస్ఐఎస్ జెండాలు లభ్యమయ్యాయి. దాడి ఐఎస్ఐఎస్ భావజాలం ప్రేరేపితమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ ఘటనపై భారత నిఘా సంస్థలు సాజిద్ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నాయి. విషయం తెలిసిన హైదరాబాద్‌లోని అతడి బంధువులు షాక్‌కు గుర-య్యారు. దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, తండ్రి చనిపోయిన సమయంలో భారతదేశానికి సాజిద్ రాలేదని పోలీసులు చెప్తున్నారు.సాజిద్ అక్రమ్ ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు కుటుంబ సభ్యులకు తెలియదని పోలీసులు అంటున్నారు. సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ ఉగ్రవాదం వైపు వెళ్ళడానికి స్థానిక ప్రభావం లేదని గుర్తించారు. 1998 సమయంలో సాజిద్ అక్రమ్ పై భారతదేశంలో ఎటువంటి కేసులు లేవని పోలీసులు అంటున్నారు.

# మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

- ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా

న్యూఢిల్లీ,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపతేంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని





ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారన్ని ఫ్ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# శ్రీవారి ఆలయంలో నేటినుంచి తిరుప్పావై సేవ

తిరుమల,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :ధనుర్మాసం సందర్భంగా తిరుమల శ్రీవారి అలయంలో సుప్రభాత సేవ బదులు తిరుప్పావై పాశురాలను ప్రవచిస్తారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నుంచి నెల రోజుల పాటు సుప్రభాత సేవ రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించారు. ఈమేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం మధ్యాహ్నం 1:23 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. బుధవారం నుంచి తిరుప్పావై పాశురాలతో శ్రీవారికి మేలుకొలుపు జరుపుతున్నట్లు వివరించారు. ధనుర్మాసం సందర్భంగా మూల విరాట్టుకు బిల్వపత్రాలతో సహస్ర నామార్చన జరిపిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. శ్రీవల్లి పుత్తూరు చిలుకలతో రోజూ స్వామి వారికి అలంకరణ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీవారికి విశేష నైవేద్యాలుగా బెల్లం దోశ, శొండెలు, సీరా, పొంగల్ వంటి ప్రత్యేక ప్రసాదాలు నివేదన చేస్తున్నట్లు వివరించారు. భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామి వారికి ఏకాంతసేవ నిర్వహిస్తున్నట్లు



అందచేశారు. అలాగే వారిని అభినందిస్తూ ప్రశంసల వర్షం కురిపించారు. పాడేరుకు చెందిన గిరిజన యువకుడు బాబురావును సీఎం చంద్రబాబు అభినందించారు. అతడు మరింత ఉన్నత స్థానాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. అఖిల భారత సర్వీసు సాధించి జిల్లాకు ఎస్పీ కావాలన్నారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ.. తన ఊరికి రహదారి వేయాలని సీఎం చంద్రబాబును కోరారు. ఆ బాధ్యత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకుంటారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బలభద్రపురం గ్రామానికి చెందిన మణికంఠ సైతం ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. మణికంఠ బీఎస్సీ కెమిస్ట్రీ చదవి కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారని సీఎం చంద్రబాబు వివరించారు. చిన్నతనం నుంచి ప్రభుత్వ ఉద్యోగం చేయాలని గుంటూరు అర్బన్ ప్రాంతానికి చెందిన కాశింశెట్టి అఖిల్ గోపీచంద్‌కు ఉండేదన్నారు. బీఎస్సీ కంప్యూటర్స్ చేసిన అఖిల్.. ఆ దిశగా కష్టపడి చదవి ఈ ఉద్యోగం సాధించారని చెప్పారు. మీ ముఖాల్లో ఆనందం చూడాలని



తాము కూటమిగా ఏర్పడి కష్టపడి పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. కార్యక్రమానికి హాజరై నియామక పత్రం పొందిన మహిళా కానిస్టేబుల్ కొమ్ము శిరీష్ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మారుమూల గ్రామం నుండి తాను వచ్చానన్నారు. తన తండ్రిని ఆడపిల్లలను చదివించ వద్దంటూ అందరూ చెప్పేవారన్నారు. తనకు ఆడబిడ్డలు అయినా.. మగబిడ్డలయినా ఒకరే వారికి తన తండ్రి చెప్పేవారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సోదరి బీహార్ రాజధాని పాట్నాలోని ఎన్ఐటీలో సివిల్ ఇంజినీరింగ్ చదువుతోందని ఈ సందర్భంగా కొమ్ము శిరీష వెల్లడించారు. తనను ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదివించారని ఈ సందర్భంగా శిరీష తెలిపింది. శిరీష వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు స్పందించారు. మామూలు కుటుంబంలో జన్మించిన వారిని అసాధారణ పట్టుదలతో ఆ తల్లిదండ్రులు చదివించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

# పేదలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్

- మంత్రి అనగాని సత్యప్రసాద్

బాపట్ల,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : ఆర్థికంగా వెనకబడిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని తెదేపా కార్యాలయంలో 41 మందికి రూ.86 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.10 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఏ పేదవాడికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందలేదన్నారు. కోటి సంతకాలంటూ వైకాపా నేతలు నాటకాలు మొదలుపెట్టారని మంత్రి విమర్శించారు. రెండేళ్లలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తి చేయలేదన్నారు. జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ.. మెడికల్ కాలేజీలపై లేదని విమర్శించారు. 2019-24లో రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో




ఉందని చెప్పారు. రానున్న రోజుల్లో విశాఖ ఐటీ హబ్‌గా మారుతుందన్నారు.

# ధ్వజస్తంభాల కోసం దివ్యవృక్షాల వనం

- పలమనేరులో వంద ఎకరాల్లో పెంపకం
- ముంబాయిలోని బాంద్రాలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం
- అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్
- జగిత్యాల జిల్లా కొండగట్టులో వసతిగృహాల నిర్మాణం
- టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు

తిరుమల,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : దేశంలోని అన్ని ఆలయాలకు టీటీడీ నుంచి ధ్వజస్తంభాలు ఇవ్వడానికి 100 ఎకరాల్లో ఉద్యానవనం ఏర్పాటు చేయాలని టీటీడీ పాలక మండలి సమావేశంలో నిర్ణయించారు. టిటిడి ఆలయాలకు ధ్వజస్తంభం, రథాలు తయారు చేసేందుకు పలమనేరులో 100 ఎకరాలలో దివ్య వృక్షాలు పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. సమావేశం అనంతరం పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైర్మన్ బీఆర్ నాయుడు మీడియా సమావేశంలో వివరించారు. పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మాణానికి అదనంగా రూ.48 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. టీటీడీలోని 31 విద్యా సంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముంబాయిలోని బాంద్రాలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం చేపడతామని.. అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. టౌన్ షిప్‌లో వసతి సదుపాయంతో పాటు అన్నప్రసాద సముదాయం, ఇతర వసతులు భక్తులకు కల్పిస్తామని అన్నారు. కాటేజ్ డోనార్ స్కీంలో మార్పులకు ఆమోదం తెలిపామన్నారు. పద్మావతి కాలేజీలో అదనంగా 270 సీట్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని.. . టీటీడీలోని నాలుగు కేటగిరిలలోని 60 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. తిరుపతిలోని పలు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. శ్రీవారి పోటులో 18 సూపర్‌వైజ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. తిరుమలలోని వీధులకు పేర్లు పెట్టేందుకు కమిటీ నియామకం జరిగిందన్నారు. టీటీడీలోని కాలేజ్‌లలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లోని 62 మంది పరిచారక, అర్చకులు



జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదనంగా ఓ సన్నిధి గొల్ల నియమానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాలిబాటలో అనుభవమున్న 18 మంది అధికారుల నియామకానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా తలకోనలోని శ్రీ సిద్దేశ్వర స్వామివారి ఆలయ పునః నిర్మాణ పనులలో భాగంగా రెండవ దశలో రూ.14.10 కోట్లు మంజూరుకు నిర్ణయించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఉన్న 2100 హాస్టల్ సీట్లకు అదనంగా మరో 270 హాస్టల్ సీట్లు పెంచాలని నిర్ణయించారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో నాలుగు కేటగిరిలలో ఖాళీగా ఉన్న 60 పోస్టులకు ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా త్వరలో భర్తీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుపతిలో టీటీడీ నిర్వహిస్తున్న రోడ్ల నిర్వహణ, మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలోని రహదారులు, ప్రధాన కూడళ్ళ పేర్లను వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనలలోని శ్రీవారి నామాలు, తదితర పేర్లతో మార్చేందుకు కమిటీ ఏర్పాటు చేశాం. ఈ కమిటీలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ డా. చక్రవర్తి రంగనాథన్, అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా.మేడసాని మోహన్, పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా.డి.ప్రభాకర్ కృష్ణమూర్తిలతో కమిటీ ఏర్పాటు చేశాం. శ్రీవారి ఆలయంలో ఒక ప్రధాన సన్నిధి యాదవతో పాటు అదనంగా మరో సన్నిధి యాదవ పోస్టుల ఏర్పాటు, నిబంధనల ప్రకారం భర్తీకి ఆమోదం ఇచ్చారు. తిరుమలలోను, కాలిబాటలో ఉన్న పురాతన ప్రాశస్త్యం గల నిర్మాణాల పరిరక్షణ కొరకు ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటు చేసి, అనుభవం గల అధికారుల నియామకానికి ఆమోదం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలులో ఉన్న మధ్యాహ్న భోజన పథకం తరహాలో టీటీడీ ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్వీడబ్ల్యూ జూనియర్ కళాశాలలో డేస్కాలర్‌లకు మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయం. జగిత్యాల జిల్లా కొండగట్టులోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం వసతి సముదాయం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు.

## జిల్లా కమిటీల ఎంపికపై బాబు కసరత్తు

### త్రిసభ్య కమిటీ సభ్యులతో సమీక్ష

అమరావతి,యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : తెలుగు దేశం పార్టీకి సంబంధించిన జిల్లా కమిటీల ఎంపిక కోసం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం ముగిసింది. జిల్లా పార్టీ అధ్యక్ష పదవుల విషయం మీడియాలో వచ్చాక తలెత్తిన ఒకట్రెండు అభ్యంతరాలను పున:పరిశీలించాలని చంద్రబాబు సూచించారు. మహిళలకు ప్రస్తుతం ఉన్న 28.4 శాతం ప్రాధాన్యాన్ని 30 శాతానికి పెంచాలని చంద్రబాబు ఆదేశించారు. జిల్లా కమిటీల కోసం క్యాబినెట్ కూర్పు కన్నా ఎక్కువ కసరత్తు చేశానని సీఎం చంద్రబాబు అన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని, వారిలో సమర్థవైన నాయకత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు, కమిటీల ఎంపికలో త్రిసభ్య కమిటీ అద్భుతంగా పనిచేసిందని, నెలాఖరులోపు రాష్ట్ర కమిటీ ప్రకటన ఉంటుందని తెలిపారు ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిటీల పనితీరును సమీక్షిస్తానని, పనిచేయని వారిని తొలగించేందుకు కూడా వెనకాడనని చంద్రబాబు హెచ్చరించారు. తన దగ్గర నుంచి కార్యకర్త వరకు పార్టీ క్యాలెండర్‌కు అనుగుణంగా పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. జనవరి నుంచి అందరూ పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాల్సిందేనని తెలిపారు.

ద్యోగులు పిల్లల అవసరాలు, వైద్య పరీక్షలు, అనారోగ్యం లేదా ఇతర కారణాలు కోసం సర్వీసు ముగిసే వరకు ఈ లీవ్ తీసుకోవచ్చు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల ఉద్యోగుల సంఘాలతో జరిపిన సమావేశంలో ఈ హామీ ఇచ్చిన నేపథ్యంలో ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నిర్ణయంతో మహిళా ఉద్యోగుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## సిఎం తదితరులపై అనుచిత పోస్టులు

### బద్వేల్‌కు చెందిన వైసిపి నేత బత్తల శ్రీనివాసరెడ్డి అరెస్ట్

కడప, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన బద్వేల్‌కు చెందిన వైసీపీ కార్యకర్త బత్తల శ్రీనివాసుల రెడ్డిని అరెస్ట్ చేసినట్లు కడప ఇంచార్జ్ డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు. ఈ పోస్టులు ఫార్వడ్ చేసిన మరో 10 మందిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. మంగళవారం కడపలో ఇంచార్జ్ డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. బత్తల శ్రీనివాసుల రెడ్డిపై చిన్న చౌక్ పోలీస్ స్టేషన్‌తోపాటు వివిధ పోలీస్ స్టేషన్‌లలో పలు కేసులు నమోదైనట్లు చెప్పారు. గతంలో శ్రీనివాస రెడ్డి విదేశాలకు పారిపోయారని గుర్తు చేశారు. సోమవారం విదేశాల నుంచి హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా అతడిని ఎయిర్ పోర్టు పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులపై అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ హెచ్చరించారు. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేనా పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌తోపాటు పలువురు టీడీపీ నేతలు, వారి కుటుంబ సభ్యులపై బత్తల శ్రీనివాసులరెడ్డి సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన పోస్టులు పెట్టాడు. దీనిపై కడపకు చెందిన పలువురు టీడీపీ నేతలు గతేడాది నవంబర్ (2024)లో కడపలోని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లాగే బత్తల శ్రీనివాసులరెడ్డిపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో సైతం కేసులు నమోదయ్యాయి. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత.. బత్తల శ్రీనివాసులరెడ్డి గల్ఫ్ వెళ్లిపోయాడు. దాంతో అతడి కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. సోమవారం గల్ఫ్ నుంచి అతడు హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నాడు. అతడి ఎయిర్ పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని.. కడప పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కడప పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కడపకు తీసుకువచ్చారు. మరోవైపు దుబాయ్ నుంచి వచ్చిన వైసీపీ సోషల్ మీడియా కంటెంట్ రైటర్ అర్జున్ రెడ్డి సోమవారం రాత్రి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నాడు. ఇప్పటికే లుక్ అవుట్ నోటీసులు జారీ చేయడంతో ఎయిర్ పోర్ట్‌లో అతడిని ఇమ్మిగ్రేషన్ అధికారులు నిలిపివేశారు. అతడి అరెస్ట్‌పై గుడివాడ పోలీసులు ఎల్‌ఓసీ ఇవ్వడంతో వెంటనే కృష్ణా జిల్లా ఎస్పీకి ఇమ్మిగ్రేషన్ అధికారులు సమాచారం ఇచ్చారు. దాంతో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు గుడివాడ పోలీసులు పయనమయ్యారు. సోషల్ మీడియా కేసులో తనను అరెస్ట్ చేస్తారని అర్జున్ రెడ్డి భయాందోళన చెందాడు. దాంతో అతడు తిరిగి దుబాయ్‌కి పారిపోయాడని తెలుస్తోంది.

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

### పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?

ఆదిలాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 : మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

- 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిక



న్యూయార్క్,డిసెంబర్16: అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు . తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం. వచ్చే ఏడాది స్పేస్ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ వార్తాసంస్థ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42శాతం వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే 168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు. మరోవైపు కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా మస్క్ రికార్డు క్రియేట్ చేశారు. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో గత నెల జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది.



**సిద్దిపేట, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు సిద్దిపేట పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ. 1,00,000/- విలువైన భూ విరాళాన్ని ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. రేణుక ఎల్లమ్మ దేవాలయం మరింత సౌకర్యాలతో భక్తులకు సేవలందించేలా ఈ భూ విరాళం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్, శ్రీనగర్ కాలనీ ఎల్లమ్మ గుడి కమిటీ సభ్యులు, అలాగే కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూ విరాళంతో ఆలయ అభివృద్ధి పనులకు మరింత ఊతం లభిస్తుందని వారు అన్నారు.

## మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

### శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల లలో మూడవ విడుత 04 మండలాలలో 91 గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో, 121 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో .. మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి 05 మండలాలలో102 గ్రామపంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలలో,128పోలింగ్ లొకేషన్స్. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1720 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 563 కలవు.

**మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు**

డీసీపీ –02, ఏసీపీ –07, సీఐలు –32, ఎస్ఐలు –97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు–270, కానిస్టేబుళ్లు –520, హోం గార్డులు –240, ఆర్మ్డ్ సిబ్బంది – 190, QRT టీమ్స్–54, రూట్ మొబైల్ పార్టీలు –57, మిగతా సిబ్బంది సుమారు 200 మంది, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటు తోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితిలను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి..



**కరీంనగర్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :** ఈ నెల 17 నుండి 25 వ తేదీ వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆద్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పి. కేధార్ నాథ్ ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు హన్మంత రావు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కరీంనగర్ జిల్లా, అలుగునూర్ లో జరిగిన అండర్-14 జిల్లాస్థాయి పోటీలలో కేధార్ నాథ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా: ఇ. ప్రసాదరావు మరియు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు జి.మహేష్, యస్. రాజు లు పాల్గొన్నారు.

ఆడపిల్లల విద్యను గత నాలుగు సంవత్సరాలుగా మెడ్విన్ సంస్థ కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని మెడ్విన్ కార్యాలయంలో పిల్లల సంరక్షకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మెడ్విన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి




యమని పేర్కొన్నారు. అనంతరం 20 మంది బాలికలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, వారి సంరక్షకులు, మెడ్విన్ కోఆర్డినేటర్ ఎం.ఎ. ముజీబ్, స్వప్న, హఫీజ్, అమాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోన్ బనేగా గ్రామ సర్పంచ్

**జుక్కల్ , యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో నీ 22 గ్రామాలలో సర్పంచ్ లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రజలకు ఎవరికి పట్టం కడతారు అన్నది నేటితో తేలిపోనుండడంతో ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడిపోతారోనన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఫలితాలు ఎలా ఉంటాయో అని ఆయా గ్రామాల ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. మెజార్టీ ప్రజలు ఎవరిని ఎన్నుకుంటారు. ప్రజల ఆదరణ ఎవరికి ఉంది? యువత ఎవరి వైపు మొగ్గుచూపుతున్నారు? అంటూ గ్రామాల్లో ఏ ఇద్దరిని కలిసిన ఇలాంటి ప్రశ్నలే ఎదురవుతున్నాయి. కొందరైతే ఫలానా అభ్యర్థి అంటే ఫలానా అభ్యర్థి గెలుస్తాడు.అంటూ బెట్టింగులు కడుతున్నారు. ఏ అభ్యర్థి గెలుస్తాడో నన్న లెక్కలు వేసుకుంటున్నారు. సై అంటే సై అన్న రీతిలో సాగుతున్న సర్పంచ్ పోరులు అందరు చూపు కొత్తగా ఎన్నిక అయ్యే సర్పంచుల మీదే ఉంది. నేటి సాయంత్రం తో ఫలితాలు తేలిపోనున్నాయి.



## మంత్రిని కలిసిన నాగ్వార్ గ్రామస్తులు

**సంగారెడ్డి , యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గొల్ల అంజయ్య ఆధ్వర్యంలో నాగ్వార్ గ్రామ నూతన పాలకవర్గం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గురుదాస్, ఉప సర్పంచ్ రాయిపల్లి పాండు, వార్డ్ మెంబర్లు, యువ నాయకులు, కార్యకర్తలు మంత్రికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాగ్వార్ గ్రామానికి మరింత అభివృద్ధి పనులు మంజూరు చేయాలని వారు మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



## ఉచిత ఆరోగ్య పరీక్షలు

**యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16 :**

ఆశ్రయ్ ఆకృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవాబుపేట మండలంలోని మీనాపల్లి కలాన్ గ్రామంలో మంగళవారం ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్ మీనాపల్లి కలాన్ మరియు పి.ఎస్. మీనాపల్లి కలాన్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ శిబిరం ద్వారా కన్ను, చెవి సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 96 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ ప్రతీక్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ రూప, ఆడియో డాక్టర్ నరేష్ విద్యార్థులను పరీక్షించి, వారికి అవసరమైన చికిత్స వివరాలు, ఆరోగ్య సూచనలు అందించారు. కార్యక్రమాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## మీ పిల్లలకు తరచూ దగ్గు, జలుబు వస్తున్నాయా..?


### ఈ చిట్కాలను పాటిస్తే వారిలో రోగ నిరోధక శక్తిని పెంచవచ్చు..!

సీజన్లు మారినప్పుడు లేదా వాతావరణంలో మార్పులు వచ్చినప్పుడు సహజంగానే ముందుగా చిన్నారులకు దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి వారిలో తక్కువగా ఉంటుంది కనుక ఇలా జరుగుతుంది. దీంతో వారు తీవ్రంగా ఇబ్బంది ఎదుర్కొంటారు. రోగ నిరోధక శక్తి ఇంకా తక్కువ ఉండే చిన్నారులు హాస్పిటల్ పాలు కావల్సి వస్తుంది. అయితే కొన్ని రకాల ఇంటి చిట్కాలను పాటించడం వల్ల వారిలో రోగ నిరోధక శక్తి పెరిగేలా చేయవచ్చు. దీంతో సీజన్లు మారినప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. చలికాలంలోనూ ఈ చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ సీజన్‌లోనూ చిన్నారులకు తరచూ దగ్గు, జలుబు వస్తుంటాయి. కనుక ఈ చిట్కాలను పాటిస్తే ఉపయోగం ఉంటుంది. మన ఇంట్లో లభించే పదార్థాలతోనే ఆయా చిట్కాలను పాటించడం వల్ల చిన్నారుల్లో సహజసిద్ధంగానే రోగ నిరోధక శక్తిని పెంచవచ్చు. ఇందుకు ఎలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం లేదు.

**పసుపు, తేనె..**

చిన్నారుల ఆరోగ్యానికి పసుపు, తేనె ఎంతో మేలు చేస్తాయి. ఇవి అద్భుతమైన లాభాలను అందిస్తాయి. పసుపు వల్ల రక్త నాళాల వాపులు తగ్గుతాయి. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తేనె కూడా ఈ విషయంలో అద్భుతంగా పనిచేస్తుంది. కనుక ఈ రెండింటినీ కలిపి చిన్నారులకు ఇవ్వాల్సి ఉంటుంది. పావు టీస్పూన్ పసుపు, అర టీస్పూన్ తేనెను కలిపి చిన్నారులకు రోజూ రాత్రి పూట నిద్రకు ముందు ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అల్లం రసం లేదా కషాయం సేవించడం వల్ల కూడా రోగ నిరోధక శక్తిని పెంచవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. అర టీస్పూన్ తులసి ఆకుల రసంలో తేనె 5 చుక్కలు, కొద్దిగా అల్లం రసం కలిపి చిన్నారులకు ఇస్తుండాలి. దీన్ని ఉదయం పూట పిల్లలకు తాగించాలి. దీని వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**బెల్లం..**



బెల్లాన్ని మనం తరచూ తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటాం. అయితే చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు బెల్లం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి కనుక బెల్లం చిన్నారులకు ఎంతో మేలు చేస్తుంది. రోజూ చిన్న బెల్లం ముక్కను పిల్లలు తినేలా చూడాలి. దీని వల్ల శక్తి లభించి వారు ఉత్సాహంగా మారడమే కాదు, బద్దకస్తులుగా మారకుండా ఉంటారు. యాక్టివ్‌గా చదువుకుంటారు. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇక వేపాకులు కూడా చిన్నారులకు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచి ఇన్‌ఫెక్షన్లు తగ్గేలా చేస్తాయి. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే పిల్లలకు 2 వేపాకులను తినిపిస్తుండడం వల్ల ఉపయోగం ఉంటుంది. వారంలో కనీసం 3 సార్లు అయినా ఇలా చేస్తుంటే ఫలితం ఉంటుంది.

**నెయ్యి..**

పిల్లలకు రాత్రి పూట పాలలో దాల్చిన చెక్క పొడి లేదా యాలకుల పొడి, లవంగాల పొడి, మిరియాల పొడి, పసుపు వంటివి కలిపి తాగిస్తుండాలి. ఘాటుగా ఉంటాయనుకుంటే కాస్త తేనె కలపవచ్చు. ఇలా చేయడం వల్ల కూడా వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులను తట్టుకునే శక్తి లభిస్తుంది. పిల్లలకు రోజూ ఆహారంలో నెయ్యిని పెట్టాలి. ఇందులో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి చిన్నారులకు పోషణను అందిస్తాయి. వారిలో ఎదుగుదల సరిగ్గా ఉండేలా చూస్తాయి. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లు తగ్గేలా చేస్తాయి. చిన్నారులకు రోజూ ఒక టీస్పూన్ చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని ఇస్తుండడం వల్ల కూడా ఉపయోగం ఉంటుంది. ఇది వారి శక్తి సామర్థ్యాలను పెంచుతుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని సులభంగా పెరిగేలా చేయవచ్చు. దీంతో వారు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారు.

త్యాగాలను స్మరించుకుని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ్ దివస్ అనగానే అందరికీ స్ఫూర్తి వస్తుందని మరియు సైనికుల యొక్క త్యాగాలు స్ఫూర్తి నింపుతుందని వారు తెలుపుతూ పాకిస్తాన్ చెరలో బందిగా ఉన్నటువంటి బంగ్లాదేశ్ కు విముక్తి పొందినటువంటి రోజు అని మరియు సైనికులందరికీ పౌరులందరికీ గొప్ప రోజని వారు చెప్పారు. 1970లో కరడు కట్టిన పాకిస్తాన్ పై భారత్ సాధించిన అపూర్వ విషయం ఒకటి గుర్తు వస్తుందని ఆ విజయంతో బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, భారత అమర జవాన్ త్యాగాలు పునాదులపై బంగ్లాదేశ్ పుట్టిందని విజయ్ దివస్ భారత



చరిత్రలో సువర్ణఅక్షరాలతో లిఖించబడినదని, భీకరంగా జరిగినటువంటి యుద్ధంలో పాక్ సైన్యం భారత్ ముందు యుద్ధం చేయలేక చేతులెత్తేసిందని చెప్పారు. ఈ సంవత్సరం 54 విజయ్ దివస్ గా జరుపుకుంటున్నామని మరియు ప్రతి ఒక్కరు వీర సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశానికి రక్షణ కవచంగా ఉండాలని వారు కోరారు. తూర్పు పాకిస్తాన్ ప్రజలు వారిని విముక్తి చేయాలని అనేక మార్లు విన్నవించారని మరియు వేడుకున్నారని చెప్పారు వారి యొక్క దయనీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని భారత్ పాకిస్తాన్ సైన్యంతో పోరాడి బంగ్లాదేశ్ ను విముక్తి చేసింది అని చెప్పారు. జై జవాన్ - జై జై జవాన్ & జయహో భారత్ - జయహో జవాన్ నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



వారు జాగ్రత్తలు పాటించాల్సిందిగా కోరారు. తెల్లవారుజామున ప్రయాణాలు చేయడం వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. వాహనాలు మంచి లైటింగ్ కడిషన్ ఉండాలని, ఇండికేటర్స్ ఉపయోగించాలి, రోడ్డుపై ఒక వరసలో వెళ్ళాలని కోరారు. తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలని, పాటలు మ్యూజిక్ పెట్టుకోవద్దని, ఓవర్ టేక్ చేయొద్దని కచ్చితమైన మార్గంలో ఒకే లైన్ లో వాహనం నడపాలని పదే పదే లైన్ క్రాస్ చేయొద్దన్నారు. ఇండికేటర్ ను వెయ్యాలని వాహనాల మధ్యలో దూరం పాటించాలి, హారన్స్, వాహన శబ్దాలను గుర్తించాలి, ఇతర వాహన డ్రైవర్ లను ఇబ్బంది పెట్టకుండా అనుసరించాలి, రోడ్లపై పరిస్థితులు గమనించాలి అని కోరారు. సురక్షితంగా ప్రయాణించి గమ్యం చేరుకావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలి

**విద్యారంగ సమస్యలపై అలుపెరగని ఉద్యమం..**

**తపస్ జిల్లా అధ్యక్షుడిగా ముస్కుల సునీల్ రెడ్డి నియామకం..**



**పెద్దపల్లి, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16** :ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనకై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) అలుపెరగని ఉద్యమాలను చేపడుతోందని జోన్ ఎన్నికల పరిశీలకులు వీరమల్ల వెంకటరమణారావు అన్నారు. తపస్ జిల్లా, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నికలో భాగంగా మంగళవారం జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశం సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, 2010కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని డిమాండ్ చేశారు. మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దుకింద వేతనాలు చెల్లించాలని, కేజీబీవీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ ఇవ్వాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అనంతరం జిల్లా, మండల అధ్యక్ష్య ప్రధాన కార్యదర్శి ఎన్నికలు నిర్వహించారు. తపస్ జిల్లా అధ్యక్షుడిగా ముస్కుల సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండవేని జగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జోన్ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ వెంకటేష్, జిల్లా ఎన్నికల అధికారి బోనగిరి దేవయ్య, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావుని కలిసిన బిజెపి నేత ములుమూరి శ్రీనివాస్ ..



**రామగిరి, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16** : రామగిరి మండలం సెంటనరీ కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ మరియు కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు దోంతుల సురేష్ మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావుని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మంథని నియోజకవర్గంలోని గతంలో రాజస్థాన్ మాజీ రాజ్యసభ సభ్యుడు అట్కిన్సన్ ఎంపీ లాడ్స్ నుండి రామగిరి ఖిల్లా అభివృద్ధికి మంజూరు చేసిన విషయం గుర్తు చేస్తూ అదే విధంగా విద్యాసాగర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇచ్చంపల్లి ప్రాజెక్టు కోసం పాదయాత్ర నిర్వహించిన వారిలో పాదయాత్ర కోసం అప్పటి జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్యతో పాదయాత్ర విజయవంతం కోసం అహర్నిశలు పార్టీ కోసం కష్టపడడం జరిగిందని విద్యాసాగర్ రావు కూడా గుర్తు చేసుకున్నారు అనంతరం ఇక్కడి స్థానిక సమస్యల గురించి ములుమూరి శ్రీనివాస్ అనేక విషయాలు వారికి చెబుతూ సింగరేణిలో అనేకమంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నప్పటికీ వారికి మినిమం వేతనం సింగరేణి ఇవ్వడం లేదని ఇక్కడ జేఎన్టీయూ కళాశాల ఉన్నప్పటికీ విద్యార్థులకు సరైన బోధన సిబ్బంది మరియు అడ్వాన్స్ టెక్నాలజీ అందుబాటులో లేకపోవడం ఉన్నాయని ఇక్కడి ఈ ప్రాంతంపై సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు ఇక్కడ ఖర్చు చేయకుండా వేరే నియోజకవర్గంలో వినియోగించడంపై ఆయన దృష్టికి తీయడం జరిగిందని మరియు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని శ్రీనివాస్ , విద్యాసాగర్ రావు దృష్టికి తీసుకువెళ్ళారు, ఆయన వెంట బిజెపి నాయకుడు దోంతుల సురేష్ ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు



**సూర్యాపేట, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16** : జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం మధ్యాహ్నం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి తిరుమంజన సభను అర్చక బృందం నిర్వహించి పట్టణంలోని వాణిజ్య భవనం సెంటర్ కు అమ్మవారిని తీసుకువచ్చి అక్కడి నుండి మేళతాళాలతో భజనలతో కీర్తనలతో అమ్మవారిని పల్లకి సేవగా ఆలయానికి చేర్చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారిని ప్రతిష్టించి స్వామి వారికి అమ్మవారికి అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించి అమ్మవారు అందించిన తిరుప్పావై పాశుర పఠనం నిర్వహించారు. ఆండాళ్ గోష్టి సభ్యులు మంగళ హారతులు సమర్పించి తన్మయత్వం పొందారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమ వైభవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు భక్తులకు తెలియజేశారు కార్యక్రమంలో అర్చకులు శ్రీహరి ఆచార్యులు సంకర్షణ ఆచార్యులు ఫణి కుమార్ ఆచార్యులు నరసింహచార్యులు రామానుజాచార్యులు కార్యనిర్వాహణ అధికారి వై శ్రీనివాసరెడ్డి, బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, మాధవరావు, మంజుల, అరుణ,కవిత విజయ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచును సన్మానించిన పద్మశాలి యువజన సంఘం



**హుస్నాబాద్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16** : రాష్ట్రంలో జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జరిగిన కొండాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన మార్క రాజ్ కుమార్ ఉప సర్పంచ్ బింగి రాజు వార్డు సభ్యులను పద్మశాలి యువజన సంఘం స్థానిక అంబేద్కర్ కూడలిలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు, ఈ సందర్భంగా సర్పంచ్ మార్క రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే అన్ని సంక్షేమ పథకాలు మనకు అందే విధంగా చూస్తానని, మంచినీటి సరఫరా లో గాని డ్రైనేజీ వ్యవస్థలో గాని అలసత్వం వహించనని అర్హులైన అందరికీ పెన్షన్లు గృహ నిర్మాణ పథకాలు ఇంకా ఇలాంటి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని పద్మశాలి కులస్తులకు నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, అధ్యక్షులు బింగి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి బింగి గణేష్, కోశాధికారి తౌటు విశ్వనాథం, మిగతా సభ్యులు తౌటు రాజారాం, తౌటు నరేష్, బింగి గణేష్, బూర్ల రాజు, బూర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కాకర్లపల్లి మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16** : మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ తో పాటు బీఆర్ఎస్వి నియోజకవర్గ సెక్రెటరీ ఆకుల సాయికుమార్ మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కాకర్లపల్లి గ్రామానికి ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్ లు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నకైనా వార్డ్ మెంబెర్లు మంత్రిని శాలువాతో సత్కరించారు. గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలనీ నూతనంగా ఎన్నికైనా వార్డ్ మెంబెర్లకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనవేన ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెండే రాజయ్య, కనవెన కుమారస్వామి యాదవ్, వార్డ్ మెంబర్లు మేదరవేన పద్మ రాము, కలకుర్తి మౌనిక, మహేష్, సేనం సంతోష్, రామగళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.

## సూరయ్యపల్లి గ్రామ అభివృద్ధికి పాటుపడండి

**సర్పంచ్ నాగరాజుకు సన్మానంలో మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16** : మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నూతన సర్పంచ్ అర్ల నాగరాజు కు సూచించారు. మంగళవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా సర్పంచ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ అర్ల నాగరాజు, ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను మంత్రి అభినందించారు. గ్రామ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మంథని సీనియర్ అడ్వకేట్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రికి ఐ డి బి ఐ బ్యాంకు భారీ విరాళం

**కరీంనగర్, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16** :లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా, భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాలకు ఐ డి బి ఐ బ్యాంకు వారు ₹ 74,08,700 రూపాయల భారీ విరాళం CSR కింద అందచేశారు, ఈ విరాళం నూతనము నిర్మిస్తున్న రెటీనా డిపార్ట్ మెంట్ లో మాడ్యులర్ 3 ఆపరేషన్ థియేటర్లకు మరియు అశోక్ ల్యాండ్ బస్ గురించి ఈ డబ్బును విరాళంగా అందచేశారు, ఆ డబ్బును ఆ కార్యక్రమానికి ఖర్చుచేస్తాం. అని కంటి ఆసుపత్రిలో క్యాటరాక్ట్ ఆపరేషన్లతో పాటు గ్లకోమా, మెల్లకన్ను మరియు రెటీనా వంటివి కరీంనగర్ లో అందుబాటులో లేని సేవలు మన ఆసుపత్రిలో లభ్యం. ప్రతి గురువారం ఎవరు వచ్చినా వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తాం(తెల్ల రేషన్ కార్డు మరియు 50 ఇయర్స్ వయసు తప్పనిసరి). రెటీనా డిపార్టుమెంటు సుమారుగా 5 కోట్ల బడ్జెట్ తో ప్రారంభిస్తున్నాము ఈ సేవ కేవలం హైదరాబాద్ లో మాత్రమే లభ్యం అని ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, ప్రకాష్ హోల్లా, బొమ్మ పవన్ కుమార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్. టి. మురళీధర్ రావు, ముక్క శరత్ కృష్ణ, మ్యాడం శివకాంత్ పాల్గొన్నారు.



## శరీర దానంకు తల్లి, బిడ్డ అంగీకారం..!

- ఆదర్శంగా నిలిచిన తల్లి, బిడ్డ
- అభినందించిన సదాశయ ఫౌండేషన్

**గోదావరిఖని, యదార్థవాది విలేకరి, డిసెంబర్ 16** :తల్లి చూపిన దారి కూతురు ఎంచుకున్న గమ్యం మానవత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచి శభాష్ అనిపించుకున్నారు తల్లి, బిడ్డ. రామగుండం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సామ శిరీష, ఆమె తల్లి శారద తీసుకున్న నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలతోపాటు శరీరాన్ని కూడా దానం చేస్తామని ప్రకటిస్తూ మానవత్వానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న శిరీష, విద్యతో పాటు విలువలు కూడా బోధించాల్సిన బాధ్యతను ఆచరణలో చూపించారు. మంచిర్యాలలో నివసిస్తున్న ఆమె తల్లి శారద... సదాశయ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అవయవదాన అవగాహన కార్యక్రమాల ప్రభావంతో ఈ మహత్తర నిర్ణయానికి వచ్చారు. మరణానంతరం ఇతరులకు చూపు, జీవితం అందించడంతో పాటు మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా శరీరాన్ని దానం చేయాలని శారద తన కూతురు శిరీషకు తెలియజేశారు. తల్లి ఆలోచనను గౌరవించిన శిరీష కూడా అదే బాటలో నడుస్తానంటూ తల్లితో పాటు తాను కూడా అవయవాలు, శరీరాన్ని దానం చేస్తానని అంగీకరించారు. ఈ మేరకు మంగళవారం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో తల్లి, బిడ్డ ఇద్దరూ తమ అంగీకార పత్రాలను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా



సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, జిల్లా సలహాదారు తడబోయిన్న రామన్న వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెద్దీ అనంతరాములు, కవిత, రఘురాం తదితరులు ప్రశంసించారు.

# చరిత్ర సృష్టించిన కామెరూన్ గ్రీన్!

- అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డ్
- రూ.25.20 కోట్ల రికార్డ్ ధరకు కొనుగోలు
- గ్రీన్‌ను సొంతం చేసుకున్న కోల్‌కతా నైట్‌రైడర్స్
- సర్‌ఫరాజ్ ఖాన్, పృథ్వీ షాకు తపని నిరాశ
- లియామ్ లివింగ్‌స్టోన్ కు అదే పరిస్థితి
- వేలంలో అమ్ముడుపోని ప్రముఖ ఆటగాళ్ళు
- ఘనగా ఐపీఎల్ 2026 మినీ వేలం ప్రారంభం




ఐపీఎల్ 2026 మినీ వేలంలో అందరూ ఊహించినట్లుగానే ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ రూ.25.20 కోట్ల రికార్డ్ ధర పలికాడు. అబుదాబి వేదికగా మంగళవారం జరిగిన ఈ మినీ వేలంలో కామెరూన్ గ్రీన్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ ఈ భారీ ధరకు కొనుగోలు చేసింది. రూ.2 కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన ఈ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కోసం కేకేఆర్, చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తీవ్రంగా పోటీ పడ్డాయి.రాజస్థాన్ రాయల్స్ మధ్యలోనే తప్పుకోగా.. సీఎస్‌కే, కేకేఆర్ నువ్వా-నేనా అన్నట్లు బిడ్ వేసాయి. చివరకు సీఎస్‌కే ఈ బిడ్ వార్ నుంచి తప్పుకోవడంతో కామెరూన్ గ్రీన్ కేకేఆర్ సొంతమయ్యాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా కామెరూన్ గ్రీన్ నిలిచాడు. ఈ క్రమంలో అతను మిచెల్ స్టార్క్ రికార్డ్‌ను అధిగమించాడు. ఐపీఎల్ 2024 మినీవేలంలో స్టార్క్‌ను కేకేఆర్ రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది.సీఎస్‌కే వెనుకడుగు వేయడంతో ఐపీఎల్ ఆల్‌టైమ్ అత్యధికర ధర రిషభ్ పంత్(రూ.27 కోట్లు)రికార్డ్ చెక్కుచెదరకుండా ఉంది. వేలంలో రూ. 25.20 కోట్లు పలికినా కామెరూన్ గ్రీన్‌కు రూ.18 కోట్లు మాత్రమే దక్కనున్నాయి. మిగతా రూ.7.20 కోట్ల బీసీసీఐ ఖాతాలో చేరుతాయి. విదేశీ ఆటగాడికి ఎవరికైనా గరిష్టంగా రూ. 18 కోట్లు మాత్రమే దక్కేలా బీసీసీఐ కొత్త రూల్ తీసుకొచ్చింది.మెగా వేలంలో గరిష్టంగా రిటెన్షన్ విలువను మాత్రమే అందజేయాలని నిర్ణయించింది. వేలంలో అంతకంటే ఎక్కువ వచ్చినా మిగిలిన మొత్తం బీసీసీఐకి వెళ్లేలా రూల్ తీసుకొచ్చింది. కొందరు విదేశీ ఆటగాళ్లు తెలివిగా మినీ వేలం బరిలో నిలిచి భారత ఆటగాళ్ల కంటే ఎక్కువ ధరను సొంతం చేసుకోవడంపై విమర్శలు రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది.జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్‌తో వేలం ప్రారంభం కాగా అతన్ని కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. డేవిడ్ మిల్లర్‌ను రూ. 2 కోట్ల కనీస ధరకు ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. రూ.75 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చి పృథ్వీ షాకు మరోసారి నిరాశే ఎదురైంది. ఒక్క ఫ్రాంచైజీ కూడా అతన్ని తీసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. రూ.2 కోట్ల బేస్ ప్రైజ్ కలిగిన డెవాన్ కాన్వే కూడా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. ఫ్రాంచైజీల కోరిక మేరకు ఈ ఆటగాళ్లను మళ్లీ వేలం వేసే అవకాశం కూడా ఉంది. అమ్ముడుపోని ఆటగాళ్ల జాబితాలో ఇంగ్లండ్ ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్ పేరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది, ఎందుకంటే అతను చాలా పెద్ద ప్లేయర్. ఆల్ రౌండర్ కూడా. అలాంటి వ్యక్తిని ఏ ఫ్రాంచైజీ తీసుకోలేదు. అయినప్పటికీ, ఏ జట్టు కూడా అతని కోసం బిడ్ వేయలేదు. లివింగ్‌స్టోన్ తన బేస్ ధరను 2 కోట్ల రూపాయలుగా నిర్ణయించుకున్నాడు. మరోవైపు, సర్ఫరాజ్ ఖాన్, పృథ్వీ షా పేర్లు మొదట సెట్‌లో ఉన్నాయి, అయినప్పటికీ వారిని ఎవరూ కొనలేదు. ఇద్దరు భారత బ్యాట్స్‌మెన్‌ల బేస్ ధర 75 లక్షలు. డెవాన్ కాన్వే, ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జానీ బైర్‌స్టోలను కూడా ఎవరూ కొనలేదు.

### ఐపీఎల్ 2026 వేలం: టాప్ 5 ఖరీదైన ఆటగాళ్లు

ఐపీఎల్ మినీ వేలంలో అత్యంత ఖరీదైన టాప్ 5 ఆటగాళ్ల జాబితా ఇక్కడ ఉంది:

1) కామెరాన్ గ్రీన్ (ఆస్ట్రేలియా) - రూ. 25.20 కోట్లు (కేకేఆర్)

2) మతీషా పతిరనా (శ్రీలంక) - రూ. 18.00 కోట్లు (కేకేఆర్)

3) కార్తీక్ శర్మ (భారతదేశం) - రూ. 14.20 కోట్లు (సీఎస్కే)

4) ప్రశాంత్ వీర్ (భారతదేశం) - రూ. 14.20 కోట్లు (సీఎస్కే)

5) అకిబ్ దార్ (భారతదేశం) - రూ. 8.40 కోట్లు (డీసీ)

### ఓవరాల్?గా ఐపీఎల్?లో అత్యధిక ధర పలికిన ప్లేయర్లు

రిషభ్ పంత్ (భారత్)- రూ.27 కోట్లు - లఖ్?నవూ సూపర్ జెయింట్స్ (2025)


శ్రేయస్ అయ్యర్ (భారత్)- రూ.26.27 కోట్లు - పంజాబ్ కింగ్స్ (2025)

కామెరూన్ గ్రీన్ (ఆస్ట్రేలియా)- రూ.25.20 కోట్లు - కోల్?కతా నైట్?రైడర్? (2026)

వెంకటేశ్ అయ్యర్ (భారత్)- రూ.23.75 కోట్లు - కోల్?కతా నైట్?రైడర్? (2025)

# అర్జున రణతుంగపై అవినీతి ఆరోపణలు

## 23 కోట్ల స్కామ్?లో అరెస్ట్ దిశగా అడుగులు



క్రికెట్ ప్రపంచంలో శ్రీలంక పేరు చెప్పగానే ఠక్కున గుర్తొచ్చే పేరు అర్జున రణతుంగ. 1996లో జట్టును విశ్వవిజేతగా నిలిపి చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు అతను. ఆస్ట్రేలియా గర్వాన్ని అణచివేసి లంక జెండా ఎగురవేసిన ఆ కెప్టెన్ అంటే ఇప్పటికీ అక్కడ దేవుడితో సమానం. కానీ, కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా. ఒకప్పుడు దేశం గర్వించే హీరోగా వెలుగొందిన రణతుంగ, ఇప్పుడు అదే దేశంలో జైలు ఊచలు లెక్కపెట్టే పరిస్థితికి వచ్చాడు. కోట్లాది రూపాయల అవినీతి ఆరోపణలు ఆయన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అర్జున రణతుంగ గతంలో శ్రీలంక ప్రభుత్వంలో పెట్రోలియం శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలోనే ఈ అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి. 2017లో ఆయిల్ కొనుగోలుకు సంబంధించిన నిబంధనలను రణతుంగ తనకు నచ్చినట్లుగా మార్చారని, దీనివల్ల ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లిందని అవినీతి నిరోధక సంస్థ కోర్టుకు తెలిపింది. స్పాట్ పర్చేస్ పేరుతో ఎక్కువ ధరకు ఆయిల్ కొనుగోలు చేయడం వల్ల శ్రీలంక ప్రభుత్వ ఖజానాకు దాదాపు 800 మిలియన్ లంకన్ రూపాయిలు (మన కరెన్సీలో సుమారు రూ. 23.5 కోట్లు) నష్టం వచ్చిందట. ఈ కేసు ఇప్పుడు రణతుంగ మెడకు బిగుసుకుంటోంది.ఈ కేసులో అర్జున రణతుంగ సోదరుడు, అప్పటి సిలోన్ పెట్రోలియం కార్పొరేషన్ చైర్మన్ ధమ్మిక రణతుంగను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆయనకు బెయిల్ లభించినప్పటికీ, దేశం విడిచి వెళ్లకూడదని కోర్టు ఆంక్షలు విధించింది. అయితే అసలు సూత్రధారిగా భావిస్తున్న అర్జున రణతుంగ ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారు. ఆయన కొలంబోలో అడుగుపెట్టగానే అరెస్ట్ చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. మార్చి 13న ఈ కేసు తదుపరి విచారణ జరగనుంది, అప్పటికల్లా రణతుంగను కోర్టు ముందు హాజరుపరచాలని చూస్తున్నారు.కేవలం అర్జున రణతుంగ మాత్రమే కాదు, ఆయన కుటుంబం మొత్తం ఇప్పుడు కష్టాల్లో ఉన్నట్లు కనిపిస్తోంది. మరో సోదరుడు, మాజీ పర్యాటక శాఖ మంత్రి ప్రసన్న రణతుంగ కూడా ఇటీవలే ఒక ఇన్సూరెన్స్ ఫ్రాడ్ కేసులో అరెస్ట్ అయ్యారు. గతంలో ఒక వ్యాపారిని బెదిరించి డబ్బు డిమాండ్ చేసిన కేసులో ఆయనకు ఇప్పటికే శిక్ష పడింది. ఇలా ఒకేసారి ముగ్గురు సోదరులు అవినీతి, మోసం కేసుల్లో ఇరుక్కోవడం శ్రీలంకలో సంచలనంగా మారింది. ఒకప్పుడు దేశ రాజకీయాలను, క్రికెట్?ను శాసించిన ఈ కుటుంబం ఇప్పుడు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.శ్రీలంకలో ఇటీవల అధికారంలోకి వచ్చిన అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకే అవినీతిపై యుద్ధం ప్రకటించారు. గత ప్రభుత్వాల్లో జరిగిన స్కామ్?లను బయటపెట్టి, దోషులను శిక్షించడమే లక్ష్యంగా ఆయన పాలన సాగుతోంది. అందులో భాగంగానే ఇప్పుడు రణతుంగ బ్రదర్స్ టార్గెట్ అయినట్లు తెలుస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టకూడదని ప్రభుత్వం కంకణం కట్టుకుంది. వరల్డ్ కప్ గెలిచి దేశానికి పేరు తెచ్చిన కెప్టెన్ అయినా సరే, అవినీతి మరక అంటుకుంటే చట్టం ముందు దోషే అని అక్కడి ప్రభుత్వం హెచ్చరిక చేసినట్లే అనిపిస్తోంది.

# అమెజాన్‌లోకి రష్మిక థామా మూవీ




మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన హార్రర్ మూవీస్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా కాంబోలో దీపావళి సీజన్‌లో ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ చిత్రం థామా . మ్యాడ్‌డాక్ హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. తెలుగులో కూడా డబ్బింగ్ అయిన ఈ చిత్రానికి యావరేజ్ టాక్ వచ్చింది. ఆ తర్వాత థామా పాపులర్ ఓటీటీ ఎ÷-లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో ఇటీవలే రెంటల్ బేసిస్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రాన్ని ఇక ఉచితంగా చూసేయొచ్చు. థామా అమెజాన్ సబ్ స్క్రైబర్లకు ఉచితంగా అందుబాటులో ఉంది. హిందీ, తెలుగు ఆడియోతోపాటు ఇంగ్లీష్ సబ్ టైటిల్స్ తో వీక్షించవచ్చు. ఆదిత్య సర్పోట్‌దర్ డైరెక్టర్ చేసిన ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్దిఖీ, పరేశ్ రావల్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సచిన్-జిగర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. మలైకా అరోరా, నోరా ఫతేహి, వరుణ్ ధవన్ కామియో రోల్స్‌లో నటించారు.

# ఓజి విజయంతో పవన్ ఖుషీ

## డైరెక్టర్ సుజిత్‌కు కారు బహుకరణ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు చాలా రోజుల తర్వాత బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత పవన్‌కి ఓజీ రూపంలో బ్లాక్ బస్టర్ రావడంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం.. నటుడు పవన్ కళ్యాణ్ చిత్ర దర్శకుడు సుజిత్ కు అద్భుతమైన బహుమతిని అందించారు. 'ఓజీ' సాధించిన అద్భుత విజయానికి సంతోషించిన పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజిత్‌కు లగ్జరీ కారు ని బహుమతిగా ఇచ్చారు. ప్రముఖ కార్ల కంపెనీ లాండ్ రోవర్‌కి చెందిన రేంజ్ రోవర్ లగ్జరీ కారుని సుజిత్‌కి గిఫ్ట్‌గా ఇచ్చాడు. కాగా ఈ విషయాన్ని సుజిత్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. నేను అందుకున్న బహుమతుల్లో ఇది అత్యుత్తమమైనది. మాటల్లో చెప్పలేనంత ఆనందంగా, కృతజ్ఞతతో నిండిపోయాను. నా అత్యంత ప్రియమైన ఓజీ, కళ్యాణ్ గారి నుండి లభించిన ఈ ప్రేమ, ప్రోత్సాహం నాకు అన్నిటికంటే ముఖ్యం. చిన్ననాటి నుంచి ఆయన అభిమానిగా మొదలై ఈ ప్రత్యేక క్షణం వరకు? ఇది నిజంగా అద్భుతం. జీవితంలో ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటాను'. అంటూ సుజిత్ రాసుకోచ్చాడు.

# నా పెళ్లిపై అసత్య ప్రచారలెందుకు?

## నటి మెహరిన్ ఘాటు వ్యాఖ్యలు



తన పెళ్లి వార్తలపై అసత్య కథనాలపై నటి మెహరిన్ తీవ్రంగా స్పందించారు. తన పెళ్లంటూ ఆర్టికల్ రాసిన ఓ మీడియా సంస్థపై నటి మెహరీన్ అసహనం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా ఇలాంటి వ్యవహారాలపై మౌనంగా ఉన్నా, ఇప్పుడు మాట్లాడక తప్పడం లేదన్నారు. నేను ఎవరినీ వివాహం చేసుకోలేదు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ప్రపంచానికి చెబుతా.. అంతేగానీ తన పెళ్లి గురించి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. హరియాణాకు చెందిన భవ్యా బిష్ణోయ్‌తో మెహరీన్ నిశ్చితార్థం జరిగినా అనివార్య కారణాల వల్ల పెళ్లి రద్దు అయింది. 2022లో వచ్చిన 'ఎఫ్ 3' తర్వాత ఆమె నటించిన తెలుగు సినిమా 'స్పార్క్'. కోలీవుడ్‌లోనూ ఒక్క సినిమాలోనే (ఇంద్ర) నటించారు. ప్రస్తుతం కన్నడలో ఓ చిత్రం చేస్తున్నారు. కెరీర్‌లో గ్యాప్‌పై ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. గ్యాప్ కావాలని తీసుకోలేదని, 'ఎఫ్ 3' తర్వాత చేసిన 'సుల్తాన్ ఆఫ్ దిల్లీ' వెబ్‌సిరీస్ కోసం ఎక్కువ సమయం కేటాయించానని తెలిపారు.

# బార్డర్-2 టీజర్ విడుదల



1997 నాటి ఐకానిక్ వార్ డ్రామా 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం 'బోర్డర్ 2'. ఈ సీక్వెల్‌లో సన్నీ డియోల్‌తో పాటు వరుణ్ ధావన్, దిల్‌జిత్ దోసాంజ్, అహన్ శెట్టి కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఈ సినిమాకు అనురాగ్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.ఈ టీజర్‌లో బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ తన పాత మేజర్ కుల్‌దీప్ సింగ్ పాత్రలో తిరిగి కనిపించి అభిమానులను ఆకట్టుకున్నారు. మీరు ఆకాశం నుంచో, భూమి నుంచో, సముద్రం నుంచో ఎక్కడి నుంచి చొరబడాలని ప్రయత్నించినా, మీకు ముందు ఒక హిందుస్తానీ సైనికుడు నిలబడి కనిపిస్తాడు. కళ్లలోకి కళ్లు పెట్టి, ధైర్యంగా నిలబడి, దమ్ముంటే రండి, ఇదిగో హిందుస్థాన్ ఇక్కడే ఉంది అంటాడు. అంటూ టీజర్‌లో సన్నీ డియోల్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటుంది. టీజర్ చివర్లో, సన్నీ డియోల్ తన సైనికులను ఉద్దేశించి మీ నినాదం ఎక్కడిదాకా వినిపించాలి? అని అడగగా, వారు గట్టిగా లాహోర్ దాకా!' అని జవాబివ్వడం హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం కూడా 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కించినట్లు మేకర్స్ తెలిపారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, **BINGI SATHAIAH** YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM
TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519